క్లుప్తంగా

తహసీల్దార్‌కు సన్మానం



ఊట్కూరు: అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల విధుల్లో చేరిన తహసీల్దార్ రవి, ఎస్ఐ కృష్ణం రాజులకు నాయకులు శుక్రవారం సన్మానించారు. మండల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని కోరారు. సంఘం నాయకులు ఉప్పు శంకర్, భరత్, మల్లేష్, తిమ్మప్ప, నర్సింహులు, మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల అందజేత



మక్తల్: విశ్రాంతి పీఈటీ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తన సొంత ఖర్చులతో దాదాపు రూ. 20వేలతో క్రీడాకారులకు దుస్తులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల తన నివాసంలో శుక్రవారం అందజేశారు. ఈ నెల14, 15 తేదీలో నిజామబాద్‌లో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటారని గోపాలం తెలిపారు. ఈ నెల 11న మండలంలోని కర్నిలో జరిన ఖోఖో పోటీల్లో గెలుపొంది ఎంపికైన విద్యార్థులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత పీఈటీ గోపాలం, పీడీ రూప, స్వరూప, విష్ణువర్ధన్‌రెడ్డి, పీఈటీలు అంబ్రేష్, దామోదర్, మధు, రాజు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం



మక్తల్: బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలోని చిట్యాలలో రాష్ట్ర బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈమేరకు.. వారు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటికీ చేరేవిధంగా కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. ప్రతాప్‌రెడ్డి, నాగప్ప, శ్రీకాంత్, కర్నిస్వామి, లక్ష్మణ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ద్యావరింటి నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి, రంగప్ప, హన్మంతు, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

మండలంలోని జక్లేర్‌లో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో శుక్రవారం ఉపాధ్యాయులు భోజనంకోసం విద్యార్థుల నుంచి కూరగాయాలు తెప్పిస్తున్నారు. స్టడీ సమయంలో విద్యార్థులతో పనులు చేయిస్తున్నారని, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇరిగేషన్ ఈఈకి వినతి



మరికల్: మండలంలోని ఎలిగండ్ల శివారులోని తిమ్మస్‌కుంట నీళ్లను మోటార్ల సాయంతో పంటలకు వాడుకుంటామని ఇరిగేషన్ ఈఈ ప్రతాప్‌సింగ్‌కు శుక్రవారం రైతులు వినతి పత్రానిచ్చారు. తిమ్మస్‌కుంట తూము కిందకు కుంగిపోవడంతో నీళ్లు రాని పరిస్థితి ఏర్పడిందని, దిగువన ఉన్న 30ఎకరాల వరిపంటలకు మోటార్లు పెట్టి నీటిని వాడుకుంటామన్నారు. ఇందుకు స్పందించిన ఈఈ చెరువుల్లో ఉన్న నీళ్ల పంటలకు మాత్రమే వాడుకోవాలని రైతులకు సూచించారు. రాములు, గోవర్ధన్, వెంకటప్ప, మహేష్, చెన్నకేశవులు పాల్గొన్నారు.

ఉచిత కంటివైద్య శిబిరం

మక్తల్: పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆఫ్‌బీమా అధ్యక్షుడు డీవీచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం శుక్రవారం విజయవంతమైంది. 50మంది రోగులకు కంటి పరీక్షలు చేయగా వారిలో 20మందికి కంటి సమస్య ఉండటంతో ఆపరేషన్‌కోసం ఏనుగొండ కందూర్ రాంరెడ్డి కంటి ఆస్పత్రికి వాహనంలో తరలించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు డీవీచారి, శ్రీనివాసులు, పృథ్వీరాజ్, రాకేష్, అంజన్ ప్రసాద్, నరేందర్, రమేష్ పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయాలి

మద్దూరు: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రాష్ట్రంలో ప్రాంతీయ విబేధాలు సృష్టించి రాజకీయంగా లబ్ధిపొందాలనే ఉద్దేశం గత కొంత కాలంగా వ్యవహరిస్తున్నాడని, ఇలాంటి నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎన్నికై ఏడాది కూడా గడవకముందే అవాకులు చెవాకులు పేలడం సరికాదన్నారు.

ఉమ్రా యాత్రికుడికి సన్మానం

మద్దూరు: మండల కేంద్రానికి చెందిన సలాం ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం అల్‌జూబేదా మజీద్ కమిటీలు సభ్యులు సన్మానించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన చికిని శంకరప్ప కుటుంబ సభ్యులు ఆయన నివాసంలో హజ్ యాత్రికుడికి శాలువాతో సన్మానించారు. హజ్ కమిటీ సభ్యులు రహీం, మజీద్‌ల కమిటీ సభ్యులు షేక్ అహ్మద్, ఫీర్ అహ్మద్, అబ్దుల్ ఖయ్యూం, హబీబ్, ముజీప్ అథిక్, మూసా, షబ్బీర్, చికిని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న సిబ్బంది



ధన్వాడలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ సాయిప్రకాష్

గ్రామ పంచాయతీలో ఓటర్ల జాబితా

మద్దూరు: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు లిస్టును ఉమ్మడి మండలంలోని 49గ్రామ పంచాయతీలో అధికారులు శుక్రవారం ప్రదర్శించారు. గతకొన్ని రోజులుగా గ్రామ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఓటరు సవరణలు, ఒకే వార్డులో కుటుంబ సభ్యులందరిని చేర్చడం లాంటి పనులు చేసి వీటిని పంచాయతీల్లో ప్రదర్శించినట్లు ఎంపీడీఓ నర్సింహారెడ్డి తెలిపారు. ఈ ఓటరు జాబితాల్లో తప్పుఒప్పులు, అభ్యంతరాలను గ్రామ పంచాయతీ పరిధిలో ఈ నెల 18వరకు, మండల స్థాయిలో 19వరకు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి మండలంలోని 49 గ్రామ పంచాయతీల్లో 420వార్డు గాను 57, 204 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో అన్ని జీపీలకు సంబంధించిన ఓటరు లిస్టును ఎంపీడీఓ ప్రదర్శించారు.



మద్దూర్‌లో ఓటరు లిస్టును ప్రదర్శిస్తున్న అధికారులు

ఊట్కూరు: కలెక్టర్ ఆదేశానుసారం గ్రామ పంచాయతీలకు వార్డుల వారీగా ఓటరు జాబితాను అందించినట్లు శుక్రవారం ఎంపీడీఓ ధనుంజయగౌడ్ తెలిపారు. మండలంలోని పంచాయతీలో కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వార్డుల వారీగా ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వరకు గ్రామ పంచాయతీలో ఓటరు జాబితా ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ కార్యదర్శికి తెలియజేయాలన్నారు. సురేందర్‌రెడ్డి, హారీఫ్, సిబ్బంది పోలప్ప, కనకప్ప పాల్గొన్నారు.

ధన్వాడ: మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు వార్డుల వారీగా ఓటరు జాబితాను అందించినట్లు శుక్రవారం ఎంపీడీఓ సాయిప్రకాష్ తెలిపారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వరకు గ్రామ పంచాయతీలో ఓటరు జాబితా ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు.

మహాలక్ష్మిపథకం ధ్రువపత్రాల పంపిణీ



ధృవపత్రాలు పొందినవారితో అధికారులు, నాయకులు

కోస్గి: గతంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకానికి ఎంపికైన మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మండల పరిధిలోని చెన్నారం, బిజ్జారం గ్రామాల్లో ఎంపికైన మహిళలకు కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీధర్ ధృవపత్రాలు అందజేశారు. ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఈ మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరిజా, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, టీపీసీసీ సభ్యుడు వార్ల విజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, నాయకులు నాగులపల్లి నరేందర్, అన్న కిష్టప్ప, విద్యాసాగర్, మల్లేష్, విశ్వనాథం, నాగరాజ్ పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం కేసునమోదు

నర్వ: మండలంలోని జక్కన్నపల్లికి చెందిన ఓ వివాహిత అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ కురుమయ్య తెలిపిన వివరాలిలా.. జక్కన్నపల్లికి చెందిన గొల్లకిషోర్ తండ్రి గోపాల్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు వివాహిత మహిళ అదృశ్యమైనట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. గొల్లకిషోర్ ఈ నెల 7న గ్రామంలో ప్రతిష్ఠించిన గణపతి పూజల కోసం తన తమ్ముడుతో కలిసి పూజలకు వెళ్లారన్నారు. ఆ సమయంలో మతిస్థిమితం సరిగ్గా లేని వీరి అమ్మ మంజుల అలియాస్ వరలక్ష్మీ (43) ఇంట్లోనే ఉందన్నారు. దీంతోపాటు బంధువులకు ఫోన్‌లు చేసి తప్పిపోయిన వాళ్ల అమ్మ ఆచూకి కోసం ఆరా తీయగా రాలేదన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో తల్లి ఆచూకి కోసం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కిడ్స్ జావెలిన్ త్రో అందజేత



నారాయణపేట: అథ్లెటిక్స్ క్రీడాకారులకు శుక్రవారం పట్టణానికి చెందిన ప్రైవేట్ కళాశాల అధ్యాపకుడు చంద్రశేఖర్ కిడ్స్ జావెలిన్ త్రో మూడింటిని అందజేశారు. క్రీడాకాల సౌకర్యార్థం తనవంతుగా సహకారం అందిస్తున్నట్లు అధ్యాపకుడు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, ఖేలో ఇండియా అథ్లెటిక్స్ శిక్షకురాలు హారికాదేవి, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి తరలిరండి

నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ ఈ నెల 15న హైదరాబాద్‌లో నిర్వహించే ప్రమాణ స్వీకారోత్సవానికి గీత కార్మికులు, కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలని శుక్రవారం జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మనోహర్ ప్రసాద్‌గౌడ్ పిలుపునిచ్చారు.

మహిళలకు అండగా షీటీం



అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

నారాయణపేట: జిల్లాలో మహిళలకు అండగా షీటీం పోలీసులు పనిచేస్తున్నారని పోలీసులు బాలరాజు, సమీనా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పళ్ల ఏరియాలో మహిళలకు, సీసీకెమెరాలు, సైబర్‌నేరాలపై అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. మహిళలకు ప్రేమపేరుతో వేధించిన, ఫొన్లో అనుచిత పోస్టులు చేసిన వారి వివరాలు షీటీం ఫోన్‌నంబర్ 8712670398కు కాల్‌చేసి ఫిర్యాదు ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి వేధించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. కాలనీలో దొంగతనాలు జరగకుండా భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో షీటీం పోలీసులు చెన్నయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ పరిశీలన

మద్దూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఈ నెల 10న మండలంలోని గురుకుల పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు ఉండడానికి సరైన వసతులు లేవని గ్రహించి పీహెచ్‌సీ పక్కనే గురుకుల పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతుంది. మరో అద్దె భవనంలో విద్యార్థులు నివాసం ఉంటున్నారు. అక్కడ కాకుండా మద్దూరు పీహెచ్‌సీని విద్యార్థులకు కేటాయించడానికి పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. పీహెచ్‌సీని సీహెచ్‌సీ సెంటర్‌లోకి మార్చడానికి వీలవుతుందని ఆమె పరిశీలించినట్లు పీహెచ్‌సీ డాక్టర్ శ్రీలత తెలిపారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి



సంతాపసభలో మాట్లాడుతున్న నాయకులు

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జాతీయ కార్యదర్శి సీతారాం ఏచురి జరిగిన సంతాప సభలో జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి గోపాల్, బాల్‌రాం, అంజిలయ్య గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.. కమ్యూనిస్టు అగ్రనేత కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి యావత్తు దేశానికి తీరని లోటని గుర్తుచేశారు. అంతకుముందు నిమిషం పాటు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు ఆర్ శ్రీనివాస్, సీపీఎం జిల్లా నాయకులు జోషి దస్తప్ప,బాలప్ప, శివకుమార్, కాశప్ప, నరహరి, బొమ్మన్‌పాడు అంతన్ గారి బాల్ రామ్, పవన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



ధన్వాడ: మండలంలోని కొండాపూర్‌లోని శుక్రవారం గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి జూనియర్ బేస్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ రామ్మోహన్‌గౌడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన అభిలాష్, అరవింద్ ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు నిర్మల్ జిల్లాలో జరిగే జూనియర్ బేస్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరి ఎంపికపై ప్రిన్సిపాల్ రాజారం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, పీఈటీ సుగుణాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

హిందీ భాషపై మక్కువ పెంచుకోవాలి



పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఊట్కూరు: విద్యార్థులు హిందీ భాషపై మక్కువ పెంచుకోవాలని ఇన్‌చార్జి హెచ్ఎం మురళీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ మేరకు.. హిందీ భాష గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హిందీ పండిత్ నాగేందర్, ఉపాధ్యాయులు అశోక్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హిందీ దివాస్

నారాయణపేట: హిందీ ప్రచార సమితి ఆధ్వర్యంలో శనివారం హిందీ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రచార సమితి కార్యదర్శి అమర్‌నాథ్ కాంబ్లె శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

యోగా పోటీలకు ఎంపిక

కోస్గి: గత నెల 8న పాలమూరు జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో మండల పరిధిలోని సర్జఖాన్‌పేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ నర్సింహులు తెలిపారు. ఈ నెల 14, 15 తేదీల్లో రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపికైన వారిని హెచ్ఎం కృష్ణగౌడ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ముగిసిన చెస్ పోటీలు

మద్దూరు: మండలంలోని అమర్‌గడ్డ కాలనీలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో రెండురోజుల పాటు నిర్వహించిన చెస్ పోటీలు శుక్రవారం ముగిశాయి. విజేతలుగా నర్వలోని పాతర్‌చెడ్‌కు చెందిన విశ్వచరణ్ విజేతగా నిలువగా, మద్దూరులోని చెన్వార్‌కు చెందిన కే. రాజు ద్వితీయ బహుమతి గెలుపొందారు. వీరికి భగత్‌సింగ్ యూత్ సభ్యులు విజేతకు నగదుతోపాటు బహుమతులు అందజేశారు.

దాడులు సరికాదు..



నర్వ పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు అయిన నాయకులు

కోస్గి: సీఎం రేవంత్ ప్రతిపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఇళ్లపై దాడులు చేయించడం సరికాదని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ శ్యాసం రామకృష్ణ అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ముందుగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనార్దన్‌రెడ్డి, నాయకులు వెంకట్ నర్సింహులు, సాయప్ప తదితరులు పాల్గొన్నారు.

నర్వ: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అక్రమంగా కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ముందస్తు అరెస్టు చేయడంతో అనంతరం విలేకరులతో మాట్లాడారు.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్ట్ అయిన వారిలో మహేశ్వర్ రెడ్డి, లక్ష్మన్న, దండు అయ్యప్ప, డా.శంకర్, శ్రీకాంత్‌రెడ్డి, సుధీర్, కల్వాల్ ఆంజనేయులు, జనార్ధన్, శివ, రాజారెడ్డి ఉన్నారు.

మక్తల్: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకుల దాడిని ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ముందస్తు అరెస్టు చేయడంతో వారు విలేకరులతో మాట్లాడారు.. అరెస్ట్ అయిన వారిలో వెంకట్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, హన్మంతు, నర్సింహారెడ్డి, సాగర్, విష్ణురెడ్డి ఉన్నారు.

మరికల్: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా ఆందోళనకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో అశోక్, రామస్వామి, గోవర్ధన్, రవి పాల్గొన్నారు.

ఊట్కూరు: బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం తగదని మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్ అన్నారు. శుక్రవారం ముందస్తుగా మండలంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఇబాదూర్ రెహమాన్, గంగప్ప, అరుణ్, వెంకటేష్‌గౌడ్, ఆనంద్‌కుమార్ ఉన్నారు.

విజయోత్సవ సభ వాల్‌పోస్టర్ విడుదల



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

నర్వ: ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం విజయోత్సవ సభ కరపత్రాలు, పోస్టర్‌లను పాథర్చేడ్‌లో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న, మరికల్‌లోని సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే విజయోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. కృష్ణయ్య, మాసన్న, శివకుమార్, కురుమన్న, నర్సింహులు, రాఘవేందర్, వెంకటేష్, కొండన్న, మన్యం, చంద్రయ్య, ఎల్లప్ప, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కమిటీపై హర్షణీయం

మరికల్: ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ వేసిన కమిటీ హర్షణీయమని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, రామస్వామి అన్నారు. మండలంలోని శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు.. కార్యక్రమంలో బాలకృష్ణ, శివకుమార్, మాసన్న, కుర్మన్న, రాఘవేందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వనమోదు

ధన్వాడ: త్వరలోనే ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తామని ముఖ్యమంత్రి అధికారులను సర్వీస్ రూల్స్‌కు సంబంధించిన గైడెన్స్ సిద్ధం చేయాలని ఆదేశించారని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు సభ్యత్వ నమోదు చేయించారు. ఆయన మాట్లాడుతూ సర్వీస్ రూల్స్ సాధిస్తే ఉపాధ్యాయుల చిరకాల కోరిక నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రవికుమార్, రాష్ట్ర సహ అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్, కృష్ణయ్య, బాలరాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు



పేటలో అన్నదానం నిర్వహిస్తున్న యువకులు



నర్వలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



దామరగిద్దలో పల్లకిలో వినాయకుడి ఊరేగింపు

నారాయణపేట: గణనాథుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో కొలువైన ఏకదంతుడి మండపాన్ని శుక్రవారం శ్రీగిరి పీఠం శివానందస్వామి సందర్శించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడారు.. అందరూ ఐక్యమత్యంగా ఉండి సనాతన ధర్మం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విశ్వహిందూ పరిషత్ తరఫున మేల్గిరి కాష్మె, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌నగర్ వీధిలో..

పట్టణంలోని అశోక్‌నగర్ వీధిలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద భజరంగ్ దళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

నర్వ: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు.. మండపాల వద్ద గణపయ్యలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని బీసీ కాలనీ, ఇతర కాలనీల్లో గణష్ మండపాల వద్ద అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

ఊట్కూరు: మండలంలోని పెద్దజట్రంలో వినాయక ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సహార ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణంరాజు మాట్లాడుతూ గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు మైనుద్దీన్ కులమతాలకు అతీతంగా సోదరభావంతో అన్నదానం చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిరణ్‌కుమార్, రంజిత్‌రెడ్డి, రాజు, కతలప్ప, సాయిలుగౌడ్ పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయకుడిని శుక్రవారం నిమజ్జనానికి పల్లకిలో శోభయాత్ర నిర్వహిస్తు తరలించారు. అనంతరం మంగళవాయిద్యాలతో వినాయడికి పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

17న ప్రజాపాలన దినోత్సవం

నర్వ: ఈ నెల 17న ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు.. ఉదయం 9గంటలకు మండల పరిషత్ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.